



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 151 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా ఆదివారం 12 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 151 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, SUN 12 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు
# కాఫీ కబుర్లు...





- కార్యకర్తలతో 'కాఫీ కబుర్లు' పేరుతో సీఎం చంద్రబాబు సమావేశం
- క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని దిశానిర్దేశం
- క్వాంటం టెక్నాలజీతో ఏపీని అభివృద్ధి చేస్తామని వెల్లడి
- గత ప్రభుత్వం పెంచిన కరెంట్ ఛార్జీలను తగ్గిస్తున్నామన్న ముఖ్యమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'కాఫీ కబుర్లు' పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ, పరిపాలనా అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయాల్లో నిజాయతీగా ఉంటేనే విలువ ఉంటుందని, ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలు చేయాలి కానీ జీవనోపాధిగా ఎంచుకోకూడదని ఆయన హితవు పలికారు. క్లీన్ పాలిటిక్స్‌కు టీడీపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నాడు ఐటీతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే, నేడు క్వాంటం టెక్నాలజీతో ఏపీని, అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. ఈ నెల 14న క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభిస్తాం" అని వెల్లడించారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచిందని, తమ ప్రభుత్వం ఛార్జీలను తగ్గిస్తోందని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ఫీడ్‌బ్యాక్ తీసుకోగా, తమ విద్యుత్ బిల్లుల భారం తగ్గిందని పలువురు కార్యకర్తలు ముఖ్యమంత్రికి తెలిపారు.

సమగ్ర నీటి నిర్వహణ ద్వారా ప్రాజెక్టులను నింపామని, మే 15 నాటికే పంటలకు నీరు అందిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రతి కులానికి దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు.



## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది

- రాష్ట్ర ప్రయోజనాలను కూటమి ప్రభుత్వం తాకట్టు పెడుతోందన్న అమర్నాథ్
- ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని

మిగతా 2లో



## మంత్రి టీజీ భరత్ జిమ్ వీడియోపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- జిమ్ లో మంత్రి టీజీ భరత్ కఠినమైన వర్కౌట్లు
- ఆయన కసరత్తులను రాష్ట్ర పెట్టుబడులతో ముడిపెట్టిన లోకేశ్
- అడ్డంకులు దాటుతూ పెట్టుబడులకు అనువైన వాతావరణం సృష్టిస్తున్నారని వ్యాఖ్య
- వీడియోను పంచుకున్న వైనం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌పై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికరమైన రీతిలో ప్రశంసలు కురిపించారు. జిమ్‌లో టీజీ భరత్ కఠినమైన వ్యాయామాలు చేస్తున్న వీడియోను షేర్ చేసిన లోకేశ్, ఆయన కసరత్తులను రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణంతో ముడిపెడుతూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి కలిగిస్తున్నాయి. టీజీ భరత్ జిమ్‌లో జంపింగ్స్ తో కూడిన వర్కౌట్ చేస్తున్న వీడియోను

మిగతా 2లో

## ఏపీలో 61 రోజుల చేపల వేట నిషేధం..
# ఏప్రిల్ 15 నుంచి అమలు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక
- వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం
- ప్రభుత్వం అందిస్తున్న ప్రమాద బీమా రూ. 10 లక్షలకు పెంపు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో సముద్రంలో చేపల వేటపై నిషేధం అమల్లోకి రానుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు మొత్తం 61 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిషేధం కొనసాగుతుంది. ఈ మేరకు రాష్ట్ర మత్స్యశాఖ అధికారికంగా

మిగతా 2లో





## కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం
### కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి

- ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- బ్రేకులు ఫెయిల్ కావడంతో కారుపై బోల్తా పడిన సిమెంట్ ట్యాంకర్
- ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు.. ఒకరు అక్కడికక్కడే మృతి
- క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను తొలగించి మృతదేహాన్ని వెలికితీత
- ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర టోల్‌ప్లాజా వద్ద శని వారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బ్రేకులు విఫలం కావడంతో ఓ సిమెంట్ ట్యాంకర్ అదుపుతప్పి బీఎండబ్ల్యూ కారుపై బోల్తా పడింది.

మిగతా 2లో



## అప్పులు కట్టలేక అమెరికా వీడిన జో బైడెన్ కుమారుడు

- అప్పుల ఊబిలో బైడెన్ కుమారుడు హంటర్
- దేశం విడిచి విదేశాల్లో నివసిస్తున్నట్లు వెల్లడి
- న్యాయవాదుల ఫీజులు కూడా చెల్లించలేని దీనస్థితి
- దాదాపు రూ.158 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు సమాచారం
- దక్షిణాఫ్రికాలో ఉండొచ్చని అధికారుల అనుమానం

మిగతా 2లో

# బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు



- బెంగాల్ సభల్లోని ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదన్న ప్రధాని
- మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు ఖాయమని జోస్యం
- టీఎంసీ 15 ఏళ్ల పాలనలోని అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న మోదీ
- తొలి కేబినెట్ భేటీలోనే ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం

**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.

**బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం: మోదీ హామీ**

ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం

మిగతా 2లో



## ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...
### జేడీ వాన్స్ కు స్వాగతం పలికిన షరీఫ్

- శాంతి స్థాపన కోసం అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు
- పాక్ ప్రధాని షెహబాజ్‌తో అమెరికా వైస్ ప్రెసిడెంట్ భేటీ
- శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్
- ప్రాంతీయ శాంతి స్థాపనే లక్ష్యంగా ఈ చర్చలు
- భేటీలో పాల్గొన్న జేడీ వాన్స్, జారెడ్ కుష్నర్

మిగతా 2లో

## 'వి వి గన్'గా మార్చుకోండి
### జగన్ పార్టీపై హోంమంత్రి అనిత సెటైర్స్



**పెన్ పవర్ డెస్క్:**రాజకీయ స్వార్థం కోసం కన్నతల్లిని, చెల్లెలిని కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి

మిగతా 2లో

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

- దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్‌కు చెక్
- బ్రహ్మోస్ కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు
- అమెరికా భద్రతా హామీలపై సందేహాలు పెరగడంతో భారత్ వైపు చూస్తున్న దేశాలు
- భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణి కొనుగోలుకు ఇండోనేషియా నిర్ణయం
- ఇప్పటికే ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ అందించిన భారత్, వియత్నాంతోనూ చర్చలు


మిగతా 2లో



## 2028 నుంచి ఆ బైక్‌ల రిజిస్ట్రేషన్ బంద్..

- ఢిల్లీలో పెట్రోల్ టూ-వీలర్లకు చెక్.. 2028 నుంచి రిజిస్ట్రేషన్ల బంద్!
- 2027 జనవరి నుంచే పెట్రోల్, సీఎన్‌జీ ఆటోల రిజిస్ట్రేషన్లు బంద్
- కొత్త ఈవీ టూవీలర్ కొంటే రూ.30,000 వరకు సబ్సిడీ
- పాత పెట్రోల్ వాహనాన్ని స్క్రాప్ చేస్తే రూ.10,000 అదనపు ప్రోత్సాహకం
- వాయు కాలుష్యం నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# మహనీయుల స్ఫూర్తితో కుల వివక్షను తరిమికొడదాం

'కుల వివక్ష ఇప్పుడు ఎక్కడుంది? ఇప్పుడంతా మారిపోయింది అందరూ కలిసి తింటున్నారు. కలిసి తిరుగుతున్నారు. హోటళ్లలో, జాతర్లలో, ఉత్సవాల్లో అన్నింట్లో కలిసే ఉంటున్నారు. ఇంకెక్కడుంది?' ఈమధ్య మనువాదుల నుండి ఈ మాటలు వినిపిస్తున్నాయి. మోడీ పాలనలో దేశం చాలా మారిందంటున్నారు. వివక్ష లేనే లేదంటున్నారు. కానీ?నేటికీ నిచ్చెన మెట్ల కుల జాడ్యం అణగారిన ప్రజల్ని పట్టి పీడిస్తూనే ఉంది.మాలమాదిగ పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కనిపిస్తూనే ఉంది. అయితే గతంలో ఉన్నంత మొరటుగా ఇప్పుడు లేకపోవచ్చు కానీ, కులవివక్ష రూపం మార్చుకుని మరో రూపంలో కొనసాగుతున్నది. శాస్త్ర, సాంకేతిక రంగం ఇంత అభివృద్ధి చెంది మంచి ఫలితాలు సాధిస్తుంటే ఇదేం కులవివక్ష అనుకోవచ్చు. స్వాతంత్ర్యం రాక ముందు, వచ్చిన తర్వాత కొనసాగడానికి అగ్రవర్ణాల ఆధిపత్యంతో నడిచే పాలక ప్రభుత్వాలే కారణమని చెప్పవచ్చు.మన రాష్ట్రంలోనూ దళితులపై దుర్మార్గమైన దాడులు, దౌర్జన్యాలు, లైంగిక అకృత్యాలు, హత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని జాతీయ నేర విభాగం నివేదికలు తెలుపుతున్నాయి. నగరాల్లో శాకాహారులకు మాత్రమే ఇళ్లు అద్దెకిస్తారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు అద్దెకు ఇవ్వరు. పైగా 'శాకాహారులకు మాత్రమే ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అని తమ ఇంటి గోడలు, గేట్‌లకు బోర్డులు పెడుతున్నారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి 164 రకాల కులవివక్ష రూపాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. పరిష్కారం కోసం సూచనలు చేసింది. కమిషన్ ఏర్పాటు చేసిన పాలకులు ఆ సూచనలను చిత్తశుద్ధితో అమలు చేయాలి కదా! నేటికీ పున్నయ్య సిఫారసు చేసిన నలభై అంశాల్ని సర్కార్ పట్టించుకోవడమే లేదు. ఫలితంగా నేటికీ కుల వివక్ష రూపాలు కొనసాగుతున్నాయి. పున్నయ్య కమిషన్ చేసిన సిఫారసుల్లో ప్రధానమైనది?వారంలో ఒకరోజు ప్రభుత్వ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కుల వివక్షను గుర్తించి దాన్ని రూపుమాపడానికి ప్రయత్నించడం. కానీ ఎక్కడా ఆ సిఫారసు అమలుకు నోచుకోవటం లేదు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి నెల చివరి రోజు కుల వివక్ష, అంటరానితనంపై చైతన్య సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నది. కానీ దాన్ని ఎక్కడా అమలు జరపటం లేదు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరిగిన సందర్భంలో ఏకైక రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పూర్తిగా నీరుగారుస్తున్నారు. 41 సి.ఆర్.పి.సి కింద స్టేషన్ బెయిలిస్తూ దాడులు మరింతగా పెంచడానికి ఊతమిచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. ఆరెస్సెస్-బిజెపి మనువాద మతోన్మాద విధానాలు పల్లెల వాతావరణాన్ని చెదరగొడుతున్నాయి. కుల వివక్ష, అంటరానితనాన్ని మరింతగా విస్తృత పరుస్తున్నాయి. చినజీయర్ స్వామి లాంటి వారు 'కులం ఉండాల్సిందే, కులం పోకూడదు. ఒక మనిషి శరీరానికి కాళ్లు రెక్కలు ఎంత అవసరమో, దేశానికి కులాలు అంత అవసరం' అని ప్రబోధిస్తున్నారు. గ్రామ సీమల్లో దళితులు అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే?దానికి పోటీగా ఆరెస్సెస్ వారు?ఇతరులను రెచ్చగొట్టి, ఇతర నాయకుల విగ్రహాలను పెట్టి ప్రజల మధ్య ఘర్షణలను సృష్టించి కులాల కుంపటిని రగిలించి రాజకీయాలు నడుపుతున్నారు. పూలే, అంబేద్కర్ జయంతి, వర్ధంతుల సందర్భంగా దండలేసి దండాలు పెట్టి వారి ఆశయాలు నెరవేర్చినట్టు భావిస్తుంటారు కొందరు. కానీ పూలే, అంబేద్కర్ తమ వ్యక్తిగత జీవితంలో అనుభవించిన కుల వివక్షను పారదోలటానికి ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలు నిర్మించారు. వాటి గురించి మాత్రం ఆలోచించరు. పూలే-అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తున్న కె.వి.పి.ఎస్?నేటికీ కొనసాగుతున్న కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలను చేయసాగింది. అందులో భాగంగానే ఈ నెల 11 (పూలే జయంతి) నుండి 14 (అంబేద్కర్ జయంతి) వరకు ఈ ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. క్షేత్ర స్థాయిలో కుల వివక్షపై సమగ్ర సర్వేలు చేసి ప్రత్యక్ష ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించాలని సంఘం నిర్ణయించింది. సమాజహితం కోరుకునే వ్యక్తులు, శక్తులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ఈ ఉద్యమాల్లో పాలుపంచుకోవాలని కె.వి.పి.ఎస్ పిలుపునిస్తోంది. చాప కింద నీరులా పాకుతున్న మనువాద సంస్కృతి, కుల వివక్ష, అంటరానితనం పూర్తిగా రూపుమాపబడాలంటే ప్రజలు ఐక్యంగా పూనుకోవాలి. వీటిని ప్రతిఘటించి పారదోలాలి.

# అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్'గా మారే ప్రమాదం ఉంది

- మొదటి పేజి తరువాయి

అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని 'పుత్రజయ' నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు.ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే (ఖఖ) రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 2028 నుంచి ఆ బైక్‌ల రిజిస్ట్రేషన్ బంద్..

: దేశ రాజధానిలో కాలుష్యానికి చెక్‌పెట్టేలా.. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మొగ్గు చూపేలా ఢిల్లీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వెహికిల్ ముసాయిదా పాలసీ (2026-30)ని ఢిల్లీ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది . ఇందులో కీలక ప్రతిపాదనలు ఇవే..

2027, జనవరి ఒకటి నుంచి ఎలక్ట్రిక్ త్రీ వీలర్‌ల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే అనుమతి ఉంటుంది. ఆ తర్వాత టూవీలర్స్‌ను ఆ జాబితాలోకి తీసుకువస్తారు. ఏప్రిల్ 1, 2028 నుంచి ఎలక్ట్రిక్ మోడల్స్ రిజిస్ట్రేషన్‌ను మాత్రమే అనుమతించనున్నారు. ఢిల్లీ నగరంలో పెట్రోల్, డీజిల్ వాహనాలను క్రమంగా తగ్గించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం.ప్రజలను ఈవీ కొనుగోళ్ల వైపు మళ్లించేందుకు ప్రోత్సాహకాలను ఢిల్లీ రవాణా శాఖ ప్రతిపాదించింది. ఈవీల్లోకి మారితే విద్యుత్ వినియోగం పెరుగుతుంది గనక రూ.2.25 లక్షల విలువైన టూవీలర్‌ను కొంటే.. ఒక కిలోవాట్‌అవర్‌కు రూ.10వేల నుంచి రూ.30 వేల వరకు ప్రోత్సాహకం అందనుంది. త్రీవీలర్ ఈవీలకు తొలి ఏడాది రూ.50వేలు లభిస్తాయి. క్రమంగా ఆ మొత్తం తగ్గుతూ వస్తుంది. పాతవాహనాలు తుక్కుగా మార్చి, ఈవీల్లోకి మారినా ఈ ప్రోత్సాహకాలు అందనున్నాయి. ఈవీల కోసం ప్రభుత్వం ఛార్జింగ్ సౌకర్యాలను భారీగా పెంచనుంది.

ఈ కొత్త ప్రతిపాదనలను అభిప్రాయ సేకరణ కోసం 30 రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉంచారు. వాటిని పరిగణనలోకి

తీసుకొని తర్వాత తుదిరూపు ఇవ్వనున్నారు. కాగా.. ప్రతి శీతాకాలం ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. దాంతో అక్కడి ప్రజలు శ్వాస సంబంధ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు 'ఇండియా నరేటివ్' తన కథనంలో వివరాలను వెల్లడించింది.ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన ా2/ాణ వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది.ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో-పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత పెంచింది.ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి.

భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో-పసిఫిక్ భూ-వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు

- మొదటి పేజి తరువాయి

విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు.తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు.

చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ

స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

## కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి

- మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఓ న్యాయవాది అక్కడికక్కడే మృతి చెందారు.వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ వైపు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ కీసర టోల్‌ప్లాజా సమీపంలోకి రాగానే బ్రేకులు పని చేయలేదు. దీంతో అదుపుతప్పిన ట్యాంకర్, ముందు వెళుతున్న కారు (టా 09 ఖీ 6662) మీదకు దూసుకెళ్లి బోల్తా పడింది. భారీ ట్యాంకర్ కింద కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ట్యాంకర్‌ను తొలగించేందుకు క్రేన్లు, జేసీబీలను రంగంలోకి దించారు. సుమారు గంటపాటు శ్రమించి ట్యాంకర్‌ను పక్కకు తీసి, కారులో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని వెలికితీశారు. వాహన రిజిస్ట్రేషన్ ఆధారంగా కారు యజమాని హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డిగూడకు చెందిన హైకోర్టు న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్రేకులు ఫెయిల్ అవ్వడమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అప్పులు కట్టలేక అమెరికా వీడిన జో బైడెన్ కుమారుడు

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ దేశాన్ని వీడినట్లు తెలుస్తోంది. హంటర్ బైడెన్ విదేశాల్లో నివసిస్తున్నట్లు ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్న విషయంపై తనకు కూడా స్పష్టత లేదన్నారు. తనకు చెల్లించాల్సిన 50,000 డాలర్ల బకాయిలను కూడా చెల్లించలేదని తెలిపారు. అమెరికాలో 17మిలియన్ డాలర్ల (దాదాపు రూ.158కోట్లు) అప్పు ఉన్న సమయంలో హంటర్ యూఎస్‌ను వీడడం గమనార్హం. తాను అప్పుల్లో కూరుకుపోయినట్లు హంటర్ బైడెన్ గతేడాది ఓ ఇంటర్వ్యూలోనూ వెల్లడించారు. హంటర్ బైడెన్ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉండే అవకాశం ఉన్నట్లు అమెరికా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**హంటర్‌పై కేసులు..**

2018లో తుపాకీ కొనుగోలు సందర్భంగా ఆయుధ డీలరుకు ఇచ్చిన దరఖాస్తు ఫారంలో హంటర్ తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అక్రమంగా డ్రగ్స్ కొనుగోలు చేయలేదని, వాటికి బానిస కాలేదని, తనవద్ద అక్రమంగా ఆయుధం లేదని వెల్లడించారు. అయితే అది తప్పని తేలింది. అప్పటికే హంటర్ డ్రగ్స్ అక్రమంగా కొనుగోలు చేశారు. కాలిఫోర్నియాలో 1.4 మిలియన్ డాలర్ల పన్ను ఎగవేత ఆరోపణలపై కేసు నమోదైంది.

అక్రమ ఆయుధం కొనుగోలు వ్యవహారంలో హంటర్‌పై నమోదైన కేసులో 2024 జూన్‌లో న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చింది. అమెరికా అధ్యక్ష పీఠం నుంచి దిగిపోయే సమయంలో జో బైడెన్ (జీశీవ దీఱఎవఱ) అక్రమ ఆయుధం కొనుగోలు సహా రెండు క్రిమినల్ కేసుల్లో హంటర్‌కు క్షమాభిక్ష ప్రసాదించారు. తన కుమారుడిపై కేసులు రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆరోపించారు.

# మంత్రి టీజీ భరత్ జిమ్ వీడియోపై నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ వీడియోకు ఆయన ఓ ఆసక్తికరమైన వ్యాఖ్యను జోడించారు. "రాష్ట్రంలో అత్యుత్తమ పెట్టుబడి వాతావరణాన్ని అందించడానికి మా పరిశ్రమల మంత్రి టీజీ భరత్ గారు ఇలా అడ్డంకులను దాటుతున్నారు" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో పాటు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', 'చూజ్ స్పీడ్ చూజ్ ఏపీ' అనే హ్యాష్‌ట్యాగ్‌లను కూడా జతచేశారు.

# ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...

పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి స్థాపనే లక్ష్యంగా అమెరికా, ఇరాన్ మధ్య కీలక చర్చలకు అంతా సిద్ధమైంది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ ఈ చర్చలకు వేదికగా నిలిచింది. ఈ చర్చల ప్రారంభం సందర్భంగా అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, పాకిస్థాన్ ప్రధానమంత్రి ముహమ్మద్ షెహబాజ్ షరీఫ్‌తో శనివారం సమావేశమయ్యారు.ఈ భేటీలో వాన్స్‌తో పాటు అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. ప్రధాని షరీఫ్‌కు సహాయకులుగా ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, అంతర్గత వ్యవహారాల మంత్రి మోహసిన్ రజా నఖ్వీ హాజరయ్యారు. ఇరు దేశాల ప్రతినిధులు నిర్మాణాత్మక ధోరణితో చర్చల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం పట్ల పాక్ ప్రధాని ప్రశంసించారు.ఈ చర్చలు ఈ ప్రాంతంలో సుస్థిర శాంతికి ఒక మెట్టుగా నిలుస్తాయని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతి పునరుద్ధరణ కోసం ఇరు దేశాలకు తమ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. అంతర్జాతీయంగా ఉత్కంఠ రేపుతున్న ఈ చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం లభిస్తుందని పలు దేశాలు ఆశిస్తున్నాయి.

# 'వి వి గన్'గా మార్చుకోండి

- మొదటి పేజి తరువాయి

మోసం చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాన్ని సైతం రాజకీయ లబ్ధికి ఉపయోగించుకున్నారని ఆమె ఆరోపించారు. విభజన సమయంలో సోనియా గాంధీ తో లాలూచీ పడి జగన్ బెయిల్ తెచ్చుకున్నారన్నారని తెలిపారు. తన కోసం పాదయాత్ర చేసిన షర్మిలను సైతం పక్కన పెట్టడం ఆయన నైజానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. తన ఐదేళ్ల పాలనలో విశాఖ లో భూకబ్జాలకు పాల్పడ్డారని , ఆ దెబ్బతో పెట్టుబడిదారులు వెనక్కి వెళ్లిపోయారని హోంమంత్రి అనిత విమర్శించారు. వైసీపీ కి "వి వి గన్" అని పేరు మార్చుకుంటే బాగుంటుందని అనిత సలహా ఇచ్చారు. ప్రజలకు సినిమా చూపిస్తానన్న జగన్‌కు, ఎన్నికల్లో ప్రజలే అసలైన సినిమా చూపించారని ఆమె ఎద్దేవా చేశారు.

# ఏపీలో 61 రోజుల చేపల వేట నిషేధం.. ఏప్రిల్ 15 నుంచి అమలు

- మొదటి పేజి తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. సముద్ర జీవ సంపద పరిరక్షణలో భాగంగా ఏటా ఈ నిర్ణయం తీసుకుంటున్నారు.సంతానోత్పత్తి కోసమే ఈ విరామం ప్రతి ఏటా ఏప్రిల్, మే, జూన్ నెలల మధ్య కాలం చేపలు, ఇతర సముద్ర జీవుల సంతానోత్పత్తికి అత్యంత కీలకమైన సమయం. ఈ నేపథ్యంలో సముద్ర జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు, మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం ఏటా ఈ వేట విరామాన్ని ప్రకటిస్తుంది. ఈ సమయంలో మత్స్యకారులు ప్రభుత్వానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించి వేటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 5 వేల జరిమానాతో పాటు వారి వలలను స్వాధీనం చేసుకుని, బోటు రిజిస్ట్రేషన్‌ను ఏడాది పాటు రద్దు చేస్తారు.చేపల వేట విరామ సమయంలో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం ఏప్రిల్ 17 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వివరాల సేకరణ చేపట్టనున్నారు. ఇది కాకుండా వేటకు వెళ్లే బోట్లకు డీజిల్ సబ్సిడీ, రాయితీపై ఇంజిన్లు, వలలు, తెప్ప వంటి పరికరాలను కూడా ప్రభుత్వం అందిస్తోంది. ముఖ్యంగా మోటార్ ఇంజిన్ల కొనుగోలుపై 40 శాతం రాయితీ కల్పిస్తున్నారు. భారీగా పెరిగిన బీమా సౌకర్యం మత్స్యకారుల భద్రతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని భారీగా పెంచారు. గతంలో రూ. 2 లక్షలుగా ఉన్న ఈ బీమాను ఇప్పుడు రూ. 10 లక్షలకు పెంచారు. అలాగే, సాధారణ మరణం లేదా ప్రమాదం సంభవించినా కార్మిక శాఖ ద్వారా రూ. 2 లక్షల పరిహారం అందుతుంది. ఈ బీమా సౌకర్యాలు పొందాలంటే మత్స్యకారులు తప్పనిసరిగా సహకార సంఘంలో సభ్యులై ఉండాలి. అలాగే, ఫిషింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు కలిగి ఉండి, మత్స్యశాఖ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం సమీపంలోని మత్స్యశాఖ కార్యాలయాలను లేదా గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్.

## 14 లక్షల విలువ గల 112 గ్రాములు నగలు స్వాధీనం....ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు.






తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 11. కళ్ళలోకి కారంపొడి చల్లి నగలను కాజేసిన అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... గత నెల 14న సూళ్లూరుపేట పట్టణంలోని వెంకటేశ్వర జువెలర్స్ లో నగలు చూస్తున్నట్లు చూసి యజమాని కళ్ళలో కారం పొడి చెల్లి 14 లక్షల విలువ గల 12 చైన్లను దోచుకుని ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేసి సాంకేతిక ఆధారాలతో నిందితుని గుర్తించి పట్టుకున్నామన్నారు. నిందితుడు తమిళనాడు రాష్ట్రం చెన్నై పట్టణానికి చెందిన వేల్మురుగన్ ఏ పల్సర్ బాబు గా గుర్తించాం. చోరీ చేసిన నగలను కేరళ రాష్ట్రంలో కుదువ పెట్టిన రికవరీ చేసినట్లు తెలిపారు. పల్సర్ బాబు పై 25 కేసులు ఉన్నాయి. ముద్దాయి .పై పి డి యాక్ట్ నమోదుకు చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు. రికవరీ చేసిన నగలను యజమానికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. ముద్దాయి ని కోర్టు లో హాజరు పరచి రిమాండ్ కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీసులను అభినందిస్తూ రివార్డులను అందించారు. ఈ కార్యక్రమం లో తిరుపతి క్రైమ్ ఏ ఎస్పీ శ్రీనివాసులు, నాయుడు పేట డిఎస్పీ చెంచుబాబు, సూళ్లూరుపేట సీఐ మురళీ కృష్ణ, తిరుపతి క్రైమ్ సీఐ శివకుమార్, సైబర్ క్రైమ్ సీఐ వినోద్ కుమార్, కమాండ్ కంట్రోల్ సీఐ ఈశ్వర్, సూళ్లూరుపేట ఎస్ ఐ అజయ్ కుమార్, తడ ఎస్ ఐ కొండప నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

### సమాజ మార్పుకు కృషి చేసిన మహోన్నతుడు

### వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిలు




కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 11 బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజంలో మార్పు కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం కావలిలోని ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చదువు లేకపోవడమే బలహీన వర్గాల అణిచివేత, వివక్షకు కారణమని అందరికీ విద్యను అందించే దిశగా జ్యోతిబాపూలే కృషి చేశాడు అన్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని నమ్మి దేశంలో బాలికల కోసం మొట్టమొదటిగా పాఠశాలను ప్రారంభించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త అని, మహిళల విద్యతోపాటు అనేక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసాడన్నారు. ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ఆయన తీసుకొచ్చిన సామాజిక చైతన్యాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కావలి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ పూలెకు "భారత రత్న" ఇవ్వాలి

### ఏక కంఠంతో నినదించిన బిసి ఐక్యత భవన్ నేతలు

### ఘనంగా పూలే 199వ జయంతి వేడుకలు

### రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన నేతలు






కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 11 బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే కు భారతరత్న ప్రకటించాలని కోరుకుంటున్నట్లు బిసి ఐక్యత భవన్ నేతలు ఏకకంఠంతో నినదించారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ లో బిసి ఐక్యత భవన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కావలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ట్రంకురోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు, బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉ రిటి గోవిందు, బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని వరప్రసాదరావు, బీసీ ఐక్యత భవన్ లాయర్ ఐ సాయిప్రసాద్, కే శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లు, ప్రళయకావేరి శ్రీకాంత్, ఎల్లంగారి రాజు, షేక్ ఖాదర్ భాషా, యం మాలకొండా రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఆయనకు భారతరత్న అవార్డు ఇవ్వాలని ఆయన జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినం ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# ఈ నెల 20, 21 తేదీల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు




చల్లపల్లి (కృష్ణా) : పెన్ పవర్, ఏప్రిల్ 11: నారా లోకేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు శనివారం తెలిపారు. నందమూరి బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ చైర్మన్, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ బస్సు ద్వారా ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగరం ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ లో 20వ తేదీన, పురిటిగడ్డ కృష్ణసాయి మందిర కళ్యాణ మండపంలో 21 న ఈ ప్రత్యేక బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేటి ఆహార అలవాట్లు, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం పెరుగుదల, మహిళల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా మహిళలు, వ్యవసాయ కార్మికులు, క్యాన్సర్ అనుమానం ఉన్న వారు ప్రతి ఒక్కరూ ఈ స్క్రీనింగ్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని యార్లగడ్డ శ్రీనివాసరావు కోరారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।


# మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నరసింహులు

### ఘనంగా సన్మానించిన పి.పి.ఎస్ మరియు ఎన్జీఓ సంఘం



పలమనేరు, పెన్ పవర్, ఏప్రిల్ 11, పలమనేరు మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు టి.ఎల్.నరసింహులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎన్జీఓ హోమ్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీని పరిశుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల్లో అవగాహన పెంచేందుకు మున్సిపల్ అధికారులతో కలిసి అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పలమనేరు పరిరక్షణ సమితి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథరెడ్డి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ (ఆర్.డి.ఓ), మున్సిపల్ కమిషనర్ లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మాన కార్యక్రమంలో ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, పిపిఎస్ ప్రధాన కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు రామచంద్ర, సన్నీరాజు, రాఘవయ్య, శ్రీపురం సీతారామయ్య, పొన్నుడి, రెడ్డెప్ప నాయుడు, నాగప్ప, జగన్నాథ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, దొరస్వామి, సాంబయ్య, వీరభద్ర గౌడు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం ప్రారంభం రాత్రికి రాత్రే కూల్చివేత








బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 11 ఈరోజు విగ్రహ ప్రతిష్ట అనగా శనివారం రాత్రి నిర్మాణంలో ఉన్న తాత్కాలిక ఆలయాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేసిన సంఘటన కలకలం రేపింది బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న స్థలంలో వినాయకుని విగ్రహాన్ని నిలిపేందుకు దారుల సుమతి అనే మహిళ అందరి వద్ద చందాలుడికి తాత్కాలికంగా రేకుల షెడ్యూల్ నిర్మించారు అయితే ఓ హిందూ ఏతర వ్యక్తి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రాత్రి జెసిబి ట్రాక్టర్లతో వచ్చి నిర్మాణంలో ఉన్న గుడిని కూల్చివేశారు ఈ విషయం తెలిసి నిర్మాణాన్ని కోరుకున్న దార్ల సుమతి ఆమె కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకొని అడ్డుకొన్నారు కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా పోలీసులను పిలిపించడంతో కొన్ని వస్తువులు మినహా నిర్మాణం జరిపిన ప్రాంతాన్ని చదును చేసి అక్కడ ఉన్న రాళ్లు మట్టిని తొలగించారు ఈ సంఘటనపై స్థానికంగా చర్చినియాంసమైంది

# మహిళా బిల్లు కు జగనన్న మద్దతు కాకాణి పూజిత



నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 11. నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్. కాకాణి పూజిత, మహిళల పక్షపాతి జగనన్న జగనన్న మహిళా బిల్లుకు మద్దతు తెలపడం గర్వకారణం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో మహిళలకు జరిగిన మేలు, మహిళల సాధికారత కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలపై మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల సంక్షేమం కోసం అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేశారు జగనన్న ఎప్పటికీ మహిళల గుండెల్లో నిలిచిపోతారు పార్లమెంటులో మహిళా బిల్లుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలపడంపై మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలనే జగనన్న ఆకాంక్షకు ఇది నిదర్శనం జగనన్న తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో గర్వకారణం మహిళా సంక్షేమమే ధ్యేయంగా.. జగనన్న ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసింది పదవుల కేటాయింపులోనూ, సంక్షేమ పథకాల అమలులోనూ మహిళలకే ప్రాధాన్యత ఇచ్చారు

# లారీ బీభత్సం -- ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం.. విద్యుత్ అంతరాయం

బైరెడ్డిపల్లి (చిత్తూరు) : పెన్ పవర్, ఏప్రిల్ 11: మండల కేంద్రం సమీపంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపన చిలంపల్లి గ్రామంలో. పలమనేరు సమీపాన శరన్ డాబా హోటల్ దగ్గర విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొట్టింది. ఈ ఘటన శు క్రవారం రాత్రి చోటుచేసుకుంది. పలమనేర్ను బైరెడ్డిపల్లి జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రాత్రి సమయంలో కావడంతో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

వివరాల్లోకి వెళితే... తమిళనాడు రాష్ట్రం నుంచి తిరుమల వైపు వెళుతున్న ఓ లారీని డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల రహదారి పక్కన ఉన్న 100కేవీ ట్రాన్స్ఫార్మర్‌ను ఢీకొట్టింది. అదేవిధంగా సేలంపల్లి గ్రామ సమీపాన 25 కెవి ట్రాన్స్ఫార్మర్ ఢీకొన్నాడు. ఈ ఘటనలో ట్రాన్స్ఫార్మర్ తీవ్రంగా దెబ్బతిని శిథిలావస్థకు చేరింది. దీంతో చిలంపల్లి గ్రామంతోపాటు మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా అకస్మాత్తుగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ ఆగకుండా అక్కడి నుంచి పరారయ్యాడు.

# మత్స్యకారులకు భరోసా కల్పించేందుకే జగన్ పర్యటన

## ఫిషింగ్ హార్బర్ ను ప్రవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదు

## మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు

## జువ్వలదిన్నె లో హెలీప్యాడ్ పరిశీలన





కావలి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 11 మత్స్యకారులకు భరోసా కల్పించేందుకు ఈనెల 15న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నె పర్యటనకు వస్తున్నారని, ఫిషింగ్ హార్బర్ మత్స్యకారుల ఆస్తి అని, దాన్ని ప్రవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం కావలి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, స్థానిక మత్స్యకారులతో కలిసి హెలీ ప్యాడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెకు ఏప్రిల్ 15న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తునట్లు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసమే ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో 10% పనులు పెండింగ్‌లో పడ్డాయని, కూటమి ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హార్బర్ భూములను ప్రైవేట్ కంపెనీకి ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హార్బర్‌లో బోట్లు పెరిగే అవకాశం ఉన్న సమయంలో డిఫెన్స్ కంపెనీకి స్థలం అప్పగింతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి కంపెనీలకు వ్యతిరేకం కాదని, కానీ హార్బర్ భూములు ఇవ్వడం తగదని వ్యాఖ్యానించారు. లోకేష్ శంకుస్థాపన తర్వాత మత్స్యకారులకు ప్రవేశం ఆపారని అన్నారు. మత్స్యకారుల సమస్యలు తెలుసుకోవడానికే జగన్ పర్యటన జరుగుతుందని, జగన్ పర్యటనపై పోలీసులు, కూటమి నేతలు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మత్స్యకారులను రెండు వర్గాలుగా విడదీసే ప్రయత్నం కూటమి నాయకులు చేస్తున్నారని విమర్శించారు. మత్స్యకారుల హక్కులను కాపాడేందుకు జగన్మోహన్ రెడ్డి వస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులంతా ఇటీవల తీర ప్రాంతంలో తమకు జరిగిన అన్యాయంపై, హక్కుల పోరాటం పై చర్చలు జరిపారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నె పర్యటనలో నెల్లూరు నుండి శ్రీకాకుళం వరకు తీర ప్రాంతాల్లోని మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమానికి కీలకమైన ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 15న జగన్ పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక మత్స్యకారులకు, వై ఎస్ ఆర్ సి పి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి మత్స్యకార యువత, మహిళలు, కాపులు, పెద్దలతో జువ్వలదిన్నెలో సమావేశం అవుతారని, అనంతరం మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. తమ సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు మత్స్యకారులు సిద్ధంగా ఉన్నారన్నారు. మత్స్యకారులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తీర ప్రాంతంలో ఉన్న గ్రామాల్లోని మత్స్యకారులందరూ జగన్ పర్యటనకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, స్థానిక మత్స్యకార నేతలు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబా పూలే

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన కూటమినేతలు





కావలి ఆర్ సీ ఇంచార్జి పెన్ పవర్ ఏప్రిల్ 11 మహిళా విద్యకు ప్రాధాన్యం ఇచ్చి సమాజ మార్పుకు బలమైన పునాది వేసిన మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప సంఘసంస్కర్త అని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారి ఆదేశాల మేరకు, కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, కుల వివక్షను నిర్మూలించేందుకు విద్యనే ప్రధాన ఆయుధంగా భావించి ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. అలాగే, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే గారి సహకారం కూడా అపారమని, ఇద్దరూ కలిసి మహిళల విద్యాభివృద్ధికి మార్గదర్శకులయ్యారని కొనియాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక, రాజకీయ చైతన్యానికి పూలే గారి ఆలోచనలు ఎంతో ప్రేరణగా నిలిచాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు గారు కూడా పూలే ఆశయాలను కొనసాగిస్తూ బడుగు వర్గాల అభివృద్ధి కోసం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై మాట్లాడితే సరి,లేకపోతే సరైన గుణపాఠం తప్పదు !

## మూడు రోజుల ఎమ్మెల్యే పర్యటనకే మతి పోతోందా?

## మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై టిడిపి నాయకుల స్ట్రాంగ్ వార్నింగ్



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 11, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అభివృద్ధిపై మాట్లాడితే సరి,లేకపోతే సరైన గుణపాఠం తప్పదని వి.కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం వి.కోట మండల పరిధిలోని లింగాపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. వైసీపీ వాళ్ళు వేసిన రోడ్డుకు మేము శిలాఫలకం వేశామనడం కరెక్ట్ కాదు.గతంలో కల్వర్టుకు కంకర పరచి వదిలేస్తే మేము మిగిలిన పనులు చేశాం, దానిని మాజీ ఎమ్మెల్యేనే వేశారని చెప్పడం కరెక్టా అని ప్రశ్నించారు.మా హయంలో మంజూరు చేశామనడం కోసం మాత్రమే అక్కడ శిలాఫలకం వేశామని,మళ్ళీ మేము ప్రక్కన శిలాఫలకం కొత్తగా వేయలేదన్నారు. శిలాపలకాలు పగలగొట్టడం మీ సంస్కృతి గతంలో పాపేపల్లి కాలనీలో శిలాఫలకం ధ్వంసం చేసింది మీ వైసీపీ నేతలు కాదా అని ప్రశ్నించారు.హంద్రీ నీవా కాలువలో నీరు వచ్చాయని, మీరు మీ మంత్రి పెద్దిరెడ్డి అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డిని తీసుకొచ్చి ట్యాంకర్లతో నీరుపోసి సెట్టింగ్స్ చేసింది మీరు కాదా,ఇది చూసి తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలంతా నవ్వుకొన్నారు తెలియదా,మేం అధికారం లోకి రాగానే హంద్రీనీవా ద్వారా 7నెలలుగా నీరు ప్రవహిస్తూనే ఉన్నది,ఇది మీ కళ్ళుకు కనిపించలేదా అని ప్రశ్నించారు.అంబేద్కర్ భవన్,బీసీ భవన్,స్పోర్ట్స్ కాంప్లెక్స్,షాదీఖానా,కోల్డ్ స్టోరేజ్ లాంటి అనేక అభివృద్ధి పనులు వి.కోటలో ఆపింది మీరు కాదా అన్నారు.గత మీ ఐదేళ్ళ హయాంలో అభివృద్ధిని ఆపేసి,తిరిగి మాపై అభాండాలు వేయడం సరికాదని హితవు పలికారు. మీపార్టీ వాళ్లు గ్రూప్ కట్టి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. మీ ధోరణి నచ్చకే,మీ వైసీపీ నాయకులు,కార్యకర్తలు టిడిపి లోకి వస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని ఆరోపణ చేశారు కదా,అది తెలుసుకోవాలంటే మీరే మారు వేషంలో చీర,జాకెట్ వేసుకుని ఆర్టీసీ బస్సెక్కి కూర్చో అప్పుడు టికెట్ అడగరని,అప్పుడైనా మీకు తెలుస్తుందని ఎద్దేవా చేశారు.దీనికంటే నిదర్శనం ఏమి కావాలో చెప్పు,మీకు అభివృద్ధి కావాలంటే అడుగు చేసిచూపిస్తాం,ఆది కాకుండా గ్రామాల్లో మాకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోండి.అప్పుడు మా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిన సంస్కృతి మీది,టీడీపీ నేతలపై 25 తప్పుడు కేసులు పెట్టి 150 మందిని ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు మీపై మేం తపుడు కేసులు పెట్టామా,ఆఖరికి మీడియా సోదరులపై కూడా కేసులు పెట్టారు,కరోనా సమయంలో బ్రిడ్జ్ ప్రారంభిస్తే ఆవార్త పెట్టారు.అప్పుడు వార్తలు ప్రసారం చేసిన విలేఖరులను అమ్మనా బూతులు తిట్టిన ఘనత మీదే మరిచిపోయారా అన్నారు.వైఎస్సార్ వాళ్ళది ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయని,ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరైతే ఆది రాకుండా అడ్డుకున్న ఘనత మీదే కదా అటువంటి మీరు మాపై మాట్లాడటం సిగ్గుచేటు.భూములు కబ్జాచేసింది ఎవరు, మంజనాథ థియేటర్ వద్ద బినామీలపై లేఔట్ వేసి ఒక ఎకరా గంగమ్మ యేరు కబ్జాచేసి కోట్లు సంపాదించింది మీరు కాదా,ఆ కాలువ ఇప్పుడు కొలిస్తే బయటపడుతుంది మీకబ్జాల పర్వం. గత 2యేళ్ళుగా మీ వైఎస్సార్ నేతలు, కార్యకర్తలు మాతో టచ్లో ఉన్నారు చేతనైతే వాళ్లను అదుపు చేసుకో,ఏదో డబ్బా కొట్టుకోవాలని మాపై నిందలా అని నాయకులు మండి పడ్డారు.ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న,మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, నాయకులు రంగనాథ్, మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, ధీరజ్,బీజేపీ నాయకులు కొంగాటం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్మాదిపై పోలీసుల కాల్పులు



ఖాజీపేట/చాపాడు పెన్ పవర్,ఏప్రిల్ 11: (మైదుకూరు) రాష్ట్రంలో సంచలనం రేపిన కడప జిల్లా ఖాజీ పేటలో బాలికను గొంతుకోసి చంపిన ఉన్మాది వెంకటేశ్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. పోలీసుల అదుపులో ఉన్న వెంకటేశ్ శనివారం తెల్లవారుజామున తప్పించుకునేందుకు యత్నించాడు. మైదుకూరు నుంచి వేరే ప్రాంతానికి తరలి స్తున్న సమయంలో ఇద్దరు కానిస్టేబుళ్లను గాయపరిచాడు. పారిపోతున్న నిందితుడిని అడ్డుకునేందుకు పోలీసులు గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. నిందితుడు ఎదురు తిరిగాడు. అతడి కాళ్లపైకి పోలీసులు కాల్పులు జరిపారు. గాయపడిన నిందితుడిని కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం... బాలికను కిరాతకంగా చంపిన కేసులో నిందితుడైన ఆవుల వెంకటేష్‌ను మొదటగా శుక్రవారం ఖాజీపేట పోలీసు స్టేషన్‌లో ఉంచారు. అక్కడ బాలిక తరపున బంధువులు నిరసనకు దిగడంతో మైదుకూరు పోలీసుస్టేషన్‌కు తరలించారు. మైదుకూరులో నిందితుడిని ఉంచడం భద్రత దృష్ట్యా మంచిది కాదని భావించిన ఉన్నత అధికారులు డివిజన్ పరిధిలోని ఇతర ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేశారు. బద్వేలుకు వెళుతుండగా బసాపురం వద్ద టోల్‌గేట్ సమీపంలో పోలీసుల నుంచి పరారీ అయ్యేందుకు ప్రయత్నం చేశాడు. ఈ సందర్భంలో ఖాజీపేట పోలీస్ సిబ్బంది శివయ్య, నరసింహులపై దాడికి ప్రయత్నించాడు. పోలీసులు హెచ్చరికలు జారీ చేసిన వినకపోవడంతో అతనిపై కాల్పులు జరపగా కాలికి గాయమైనది. వెంటనే చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. గాయపడిన ఇద్దరు పోలీస్ సిబ్బందిని మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.గాయపడ్డ పోలీసులను పరామర్శించిన ఎస్పి కీర్తన హత్య చేసిన కేసులో నిందితుడు వెంకటేష్ చేతిలో గాయపడ్డ పోలీసులను శనివారం ఎస్పి నచికిత్ విశ్వనాథ్ పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాజీపేట పోలీసుస్టేషన్ పిసిలు శివయ్య, నరసింహులు గాయపడ్డారన్నారు. కీర్తన అనే అమ్మాయిని నిందితుడు వెంకటేష్ చాలా దారుణంగా హత్య చేశాడన్నారు. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమన్నారు. అమ్మాయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో యువకుడు హత్యకు పాల్పడ్డాడన్నారు. చికిత్స కోసం హాస్పిటల్‌కి వెళుతూ మార్గమధ్యంలో మరణించిందన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. శుక్రవారం రాత్రి సురక్షిత ప్రాంతానికి తరలిస్తుండగా పారిపోయే ప్రయత్నం చేశాడన్నారు. అప్రమత్తమైన పోలీసులు నిందితుడు కోసం గాలించా రన్నారు. నిందితుడు పోలీసులపై కత్తితో తిరగ బడ్డాడన్నారు. ఈ సందర్భంలో పోలీసులకు గాయాల య్యాయన్నారు. నిందితునికి పోలీసులు హెచ్చరిక జారీ చేసినా కానీ నిందితుడు సహకరించలేదన్నారు. రెండు రౌండ్లు కాల్పులు జరిపారన్నారు. ఒక రౌండ్ గాలిలోకి, మరో రౌండ్‌లో నిందితుడి కాలిపై ఫైర్ చేశారన్నారు. కాళ్ళకి గాయమైన నిందితున్ని చికిత్స కోసం రిమ్స్‌కు తరలించామన్నారు. జిల్లాలో మహిళలపై ఎటువంటి దాడులు జరిగిన గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసుల మీద తిరగబడితే ధైర్యంగా ఎదుర్కొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల రక్షణ కోసం రౌడీషీటర్లపై గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.మృతురాలి తల్లిదండ్రులతో మాట్లాడామని, నిందితునికి శిక్షపడేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం, పోలీసులు, ఉన్నతాధికారుల నుండి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.క్రిమినల్ చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.నిందితుడిని అప్పగించాలని గ్రామస్తుల నిరసన ఖాజీపేటలోని అగ్రహారం గ్రామానికి చెందిన బాలిక కీర్తన మృతదేహం శనివారం మధ్యాహ్నం స్వగ్రామం అగ్రహారానికి చేరుకుంది. ఉదయం కడప రిమ్స్ ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తయింది. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు తమ నివాసానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలలో భాగంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కీర్తన అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోగా నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీ సులను చుట్టూ ముట్టారు. అంతటితో ఆగకుండా బస్టాండు కూడలిలో నిరసన తెలిపేందుకు పూనుకున్నారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా ఏమాత్రం లెక్కచేయకుండా బస్టాండుకు చేరుకొని ఆందోళనలు తీవ్రతరం చేశారు. కీర్తన తల్లిదండ్రులు శ్రీనివాసులు నాగమణితో కలిసి కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించారు. నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు.పోలీసులు కేసు నీరుగార్చేందుకు యత్నిస్తున్నారు : బాలిక తల్లిదండ్రులు నిందితుడితో పాటు మరో వ్యక్తి కూడా ఉన్నారని అతని పేరు ఎందుకు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయలేదని కుటుంబ సభ్యులు పోలీసులను ప్రశ్నించారు. ఈ కేసుకు సంబంధించి నిందితుడితో పాటు మరో వ్యక్తి కూడా ఉన్నారని ఆ వ్యక్తిని ఎందుకు అదుపులోకి తీసుకోలేదని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులను అడిగారు. కేసును నీరుగార్చడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని కుటుంబ సభ్యులు తీవ్రంగా ఆరోపణలు చేశారు.ఫిర్యాదు చేస్తే రెండో వ్యక్తిపైన కేసు నమోదు చేస్తాం : డిఎస్‌పి తమకు న్యాయం చేస్తారన్న నమ్మకం లేదని పట్టుబట్టారు. మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్, పలువురు ఎస్ఐలు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు. దాదాపు సాయంత్రం 6 గంటల వరకు నిరసన కొనసాగించారు. తహశీల్దార్ రమణమ్మ సంఘటన ప్రాంతానికి వచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చినా బాధిత కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కీర్తన విషయంలో విచారణ పటిష్టంగా జరుగుతోందని, బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇస్తే రెండో వ్యక్తిపై కూడా కేసు నమోదు చేస్తామని చెప్పారు. రెండో వ్యక్తి ఎవరూ అనేది విచారణలో తేలుతుందన్నారు. కేసును నిష్పక్షపాతంగా చేపడుతున్నామని కుటుంబానికి న్యాయం తప్పక చేస్తామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా తీవ్రంగా స్పందించిందన్నారు. అనంతరం బాధితులతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఫోన్‌లో మాట్లాడారు. తమ కుటుంబానికి తప్పక న్యాయం జరిగేలా చూస్తానని అందుకు హామీగా తాను ఉంటానని చెప్పారు. నియోజకవర్గానికి రాగానే తప్పక వచ్చి కలిసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్డుపై బైఠాయింపు కార్యక్రమాన్ని విరమించారు. కీర్తన అంత్యక్రియలు ఆదివారం ఉదయం నిర్వహించనున్నారు. కీర్తనను చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఘటన పట్ల చింతిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. స్థానిక నాయకులు నిరసన విరమింప చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించ లేకపోయాయి. కీర్తనకు జరిగిన ఘటన లాంటిది మరెవరికి జరగకూడదని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

# ఉదయ్ కుమార్ సేవలు అభినందనీయం



చల్లపల్లి (కృష్ణా) : పెన్ పవర్,ఏప్రిల్ 11: గ్రామీణ పేదల వైద్య అవసరాలు దృష్టిలో ఉంచుకుని సహృదయంతో ప్రయోజనకరమైన వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఉదయ్ సేవలు అభినందనీయం అని నియోజకవర్గ యువనాయకులు మండలి బుద్ధ ప్రసాద్ వెంకట్రామ్ అన్నారు. శనివారం చల్లపల్లి మండలం పాగోలు పరిధిలోని మేకావారిపాలెంలో ఆర్.కే. ఫంక్షన్ హాలులో రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వెంకట్రామ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ముందుగా టీడీపీ నేత.రావెళ్ల కృష్ణ విగ్రహానికి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి, జ్యోతిబా పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ తండ్రి రావెళ్ల కృష్ణ స్మృతిలో గత కొన్నేళ్ళ నుంచి పేద విద్యార్థులకు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు, అగ్ని ప్రమాద బాధితులకు, పేదల ఆసుపత్రి ఖర్చులకు తమవంతు ఆర్థిక సహకారం అందిస్తున్న ఉదరు కుమార్ ఆదర్శనీయులు అన్నారు. శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో శ్రీకర, మిడ్ రేడార్ హాస్పిటల్స్ వైద్యులు 459 మందికి గుండె, షుగర్, ఎముకలు, కీళ్ళు, కంటి, శ్వాస సంబంధిత సమస్యలకు వైద్య పరీక్షలు చేసి తగిన సలహాలు, సూచనలు అందచేశారు. రావెళ్ల ఉదయ్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ ముఖ్య నాయకులు సజ్జా చలపతిరావు, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న,, , టీడీపీ నేతలు మోర్ల శివ,,, యార్లగడ్డ శ్రీనివాస్, రావెళ్ల సేవా సమితి ప్రధాన కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడి' మొక్కలతో రూ.60 కోట్లు మెక్కేస్తున్నారు




నెల్లూరు పెన్ పవర్ ఏప్రిల్ 11. ఆధారాలతో సహా వెల్లడించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరులోని వైయస్సార్సీపీ సిటీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి. 48 వేల మొక్కలు నాటే పేరుతో రూ.60 కోట్ల లూటీకి మంత్రి నారాయణ స్కెచ్ ఒక్కో మొక్కకు అక్షరాలా రూ.12 వేలు వ్యయం చేస్తున్నారు మొదటి విడత 14,741 మొక్కలకు రూ.8 కోట్లు చెల్లింపు ఒక్కో మొక్క , దాని ట్రీగార్డుకు రూ.5,446 వ్యయం ఒక్కో మొక్కకి నీరు పోసే ఖర్చు రూ.6,888 ప్రైవేటు స్థలంలో పూల మొక్కలకు ట్రీ గార్డు పెట్టేసి బిల్లులు ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పూర్తి వివరాల వెల్లడి నెల్లూరు కార్పొరేషన్‌లో అమరావతి నిర్మాణాలకు మించి అవినీతి జరుగుతోందని, మొక్కుబడిగా మొక్కలు నాటి ఏకంగా రూ.60 కోట్ల ప్రజాధనం కొల్లగొడుతున్నారని వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు. నగరంలో మొక్కల నాటే కార్యక్రమం పేరుతో అమరావతిని మించిన భారీ దోపిడీకి మంత్రి నారాయణ వ్యూహ రచన చేశారని ఆయన తెలిపారు. నేరుగా ప్రజలకు ఉపయోగపడని పనులతో యథేచ్ఛగా ప్రజాధనాన్ని దోచేస్తున్నారని ఆక్షేపించారు. మరోవైపు కేవలం రూ.350 వాటర్‌బిల్లు చెల్లించకపోయినా, పేదల ఇళ్లకు వాటర్ పైపులు కట్ చేసి దమ్మీలు బిగించారని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఏం మాట్లాడారంటే.నెల్లూరు నగరాన్ని దోచేస్తున్న నారాయణ 'ఎన్' టీమ్:

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నెల్లూరులో విచ్చలవిడితనం విపరీతంగా పెరిగిపోయింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి నారాయణ ఏర్పాటు చేసుకున్న 'ఎన్' టీమ్ నెల్లూరు నగరాన్ని దోచుకు తింటోంది. అవినీతి అనేది ఆనవాయితీగా మార్చేశారు. ఉపయోగం లేని పనులతో ప్రజల సొమ్మును బిల్లులుగా దోచుకుంటున్నారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాజెక్టు, పెయింటింగ్స్, ట్రాఫిక్ సిగ్నల్స్, బయో టాయ్‌లెట్, చెత్తను తరలించే ట్రాక్టర్లు, సిల్ట్ క్లీనింగ్, దోమల నివారణ, ఎండ్ టు ఎండ్ రోడ్.. అన్నీ అక్రమం గా దోచుకుంటున్న వైనం వీటితో పాటు లెక్క పక్కా లేని వందల కోట్ల నామినేటెడ్ కాంట్రాక్ట్ వర్కులు. ఇలా ఏది చూసినా అవినీతి, అక్రమాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే జాఫర్ సాహెబ్ కెనాల్, వీఆర్ కాలేజీ అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకురావడం జరిగింది. నాడు ఒక్కో మొక్కకు రూ.750. నేడు రూ.12 వేలు నెల్లూరులో 48 వేల మొక్కలు నాటడడంతో పాటు, వాటికి ట్రీగార్డులు, నీరు పోసే పేరుతో మంత్రి నారాయణ కోట్ల నిధుల దోచుకుంటున్నారు. అలా ఒక్కో మొక్కకు ఏకంగా రూ.12 వేలు ఖర్చు చేస్తున్నారు. అదే గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కో మొక్కకు చేసిన ఖర్చు కేవలం రూ.750 మాత్రమే. ఇప్పుడు తొలి విడతలో 14,741 మొక్కలకు సంబంధించి తన పార్టీకి చెందిన 25 మంది కాంట్రాక్టర్లకు అనుమతులిచ్చారు. మొదటి విడతలో నాటిన చెట్లకు రూ.8.03 కోట్లు చెల్లించారు. ఒక్కో మొక్క నాటి దానికి ట్రీగార్డు ఏర్పాటు చేసేందుకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.5,446. ఒక డివిజన్‌లో 1800 మొక్కకు నీళ్లు పోయడం కోసం రూ.1.24 కోట్లతో అంచనాలు రూపొందించారు. ఈ లెక్కన ఒక్కో మొక్కకు నీరు పోసే వ్యయం రూ.6,888. అలా మొత్తం మీద మొక్కను నాటేందుకు రూ.5,500, దానికి నీరు పోయడానికి 7 వేలు. మొత్తం కలిపి రూ.12 వేలకు పైగా ఖర్చు చేస్తున్నారు. 12 అడుగుల రోడ్డులో ఇరువైపులా మొక్కులేంటి?: నాడు వైయస్సార్సీపీ హయాంలో నాటిన చెట్లు ఏపుగా పెరిగి ఇప్పుడు నీడనిస్తున్నాయి. ఇప్పుడు మంత్రి నారాయణ నాటిస్తున్న మొక్కలకు రెండు నెలలే ఆకులు, పూలు ఉంటాయి. ఆక్సిజన్ ఇవ్వని, నీడ లేని ఇలాంటి చెట్ల వల్ల ఏం ప్రయోజనం? సిమెంట్ రోడ్డును కట్ చేసి మొక్కలు నాటుతున్నట్టు టెండర్లలో చెప్పుకుంటూ గ్రావెల్ రోడ్డులో నాటి సిమెంట్ రింగ్‌లు ఏర్పాటు చేశారు. చాలా చోట్ల ఇప్పటివరకు మొక్కలకు ట్రీగార్డులు కూడా ఏర్పాటు చేయలేదు. డబ్బుల కోసం 12 అడుగుల రోడ్డులో రెండు వైపులా మొక్కలు నాటి బిల్లులు కాజేస్తున్నారు. పబ్లిక్ ప్లేస్‌లలో కాకుండా ప్రైవేట్ ప్లేస్‌లో నాటిన మొక్కలకు మెష్ ఏర్పాటు చేసి బిల్లులు పెట్టుకున్నారు. కనీస బాధ్యత లేకుండా కరెంట్ తీగల కింద చెట్లను నాటారు.ఎవరైనా వర్షాకాలం సమీపిస్తున్నప్పుడు మొక్కలు నాటుతారు. కానీ నారాయణ మాత్రం అవి బతికినా చచ్చినా ఫరవాలేదు. బిల్లులు వస్తే చాలు అన్నట్లు మండే ఎండల్లో నాటిస్తున్నాడు. మరోవైపు పన్నుల పేరుతో నగర వాసులను వేధిస్తున్నారు. టేబుల్‌పై కోడి గుడ్లు అమ్ముకుంటున్న చిరు వ్యాపారిని టెంపరరీ ఎన్‌క్రోచ్మెంట్ పేరుతో పెనాల్టీ వేశారు. ఒక దగ్గర నేమ్ బోర్డు ఒక్క అడుగు ముందుకొస్తే పెనాల్టీ వేశారు. ఇంకా పేదలు నివసించే ఏరియాలో నీటి బిల్లు రూ.350 కట్టలేదని పైప్‌లైన్ కట్ చేసి దమ్మీలు పెట్టారని ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. ఇలాంటి పేదలు, సామాన్యుల దగ్గర అన్యాయం గా వసూలు చేసిన డబ్బులని తన కార్యకర్తలకు దోచి పెడుతున్నారని వివరించారు

# అన్న క్యాంటీన్‌ను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట పలనాడు జ్యోతి జగ్గయ్యపేట పట్టణంలోని కమల సెంటర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సందర్శించి అక్కడ అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన మహిళలు, పెద్దలు, వృద్ధులు, చిన్న వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరించారు. ఆహారం రుచిగా ఉందా, శుభ్రత ఎలా ఉంది అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వత్సవాయి మండలం నుండి వచ్చిన మహిళలు ఆహారం చాలా బాగుందని తెలిపారు. అన్న క్యాంటీన్ వల్ల తక్కువ ఖర్చుతో మంచి, శుభ్రమైన ఆహారం అందుతుందని, పేదలు మరియు చిన్న వ్యాపారస్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ కి, అలాగే ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే క్యాంటీన్‌లో నిర్వహిస్తున్న ఫీడ్బ్యాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అందులో సుమారు 95 శాతం మందికి పైగా సంతృప్తి వ్యక్తం చేసినట్లు గమనించి ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లపై ప్రజల్లో ఉన్న విశ్వాసం, సంతృప్తి స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఇలాంటి అన్న క్యాంటీన్లు పేదలు, మహిళలు, చిన్న వ్యాపారస్తులకు ఎంతో మేలు చేస్తున్నాయని, ఈ కార్యక్రమం ప్రశంసనీయం అని ఎమ్మెల్యే తాతయ్య పేర్కొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిబా పూలే -- ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 11: నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మహనీయ సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. శనివారం నరసరావుపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి స్మరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని కొనియాడారు. మహిళా విద్యా ప్రోత్సాహం, సామాజిక సమానత్వం స్థాపన, కుల వివక్ష నిర్మూలనలో ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలు, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించడంలో పూలే కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనే మనందరి లక్ష్యం

## పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా 200వ జయంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, జేసీ సృజన సింహ






నరసరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 11: సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు శనివారం నరసరావుపేట పట్టణంలో మరియు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన సింహాతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 200 ఏళ్ల క్రితమే మహిళా విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం పూలే పోరాడటం గొప్ప విషయమని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ సృజన సింహ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను తొలగించేందుకు పూలే వేసిన బాట నేటికీ ఆదర్శనీయమని కొనియాడారు.అంతకుముందు, ఎమ్మెల్యే పల్నాడు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలన్న పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. బహుజనుల పక్షపాతిగా పూలే వేసిన బాటలోనే తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ నడుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఈ నాయకులు.పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పూలే అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహనీయుని సేవలను స్మరించుకున్నారు.

# భారత సామాజిక ప్రజాస్వామ్యానికి మూలపురుషుడు.. మహాత్మా జ్యోతి రావు పూలే...





పెళ్లకూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11 మండల పరిధిలోని కానూరు గ్రామం లో అంబేద్కర్ విగ్రహం దగ్గర కానూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సమాజం లో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతి బా పూలే గారి 199వ జయంతి సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పూలే గారి చిత్ర పటం కు పూలమాల వేసి.. వారి సేవలు ను స్మరించుకుంటూ.. వారికీ ఘననివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కానూరు అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు సంక్రాంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశ చరిత్ర ను మనం ఎక్కువగా రాజ్యాలు, యుద్దాలు, పాలకుల విజయాలుతో గుర్తుపెట్టుకుంటాం. కాని కోట్లాదిప్రజల జీవితాలను నిజంగా మార్చిన ఆలోచనల చరిత్ర మాత్రం తరచు అంచులకు నెట్టావేయబడింది. ఆ అంచుల్లో నిలబడి భారత సమాజపు మూలాలను కదిలించిన మహానుభావుడు జ్యోతి రావు పూలే అని తెలియచేసేరు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు టీ హరికృష్ణ, విద్యార్థులు పాలుగోన్నారు.

# టోల్ ప్లాజా వద్ద ఘోర ప్రమాదం -- కారుపై బోల్తాపడిన లారీ



కీసర (ఎన్‌టిఆర్) : పెన్ పవర్,ఏప్రిల్ 11: ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కీసర టోల్‌ప్లాజా వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళుతున్న బీఎండబ్ల్యూ కారు టోల్‌గేట్ దాటుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ కాంక్రీట్ రెడీమిక్సర్ లారీ అదుపుతప్పి కారుపై బోల్తా పడింది. లారీ బరువుకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న ప్రయాణికులు లోపలే మరణించినట్లు సమచారం. ప్రస్తుతం జేసీబీ సహాయంతో లారీని పక్కకు తొలగించి, కారులో చిక్కుకుపోయిన బాధితులను బయటకు తీసేందుకు అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 11. మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం తాసిల్దార్ కార్యాలయంలో అంబటి వెంకటేశ్వర్లు ఆ మహానీయుడికి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# గంటావూరు శ్రీతిరుపతి గంగమ్మకు ప్రత్యేక పూజలు



పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 11, పట్టణంలోని గంటావూరు శ్రీతిరుపతి గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో గంగమ్మ,మారెమ్మ ఇరువురు దేవతలకు ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,వివిధ రకాల పూలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ అర్చకులు లలిత్ రామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక హారతులతో పూజలు, నిర్వహించారు. అనంతరం చైర్మన్ మురుగన్ చేతుల మీదుగా వేలాదిమందికి అన్నదానం నిర్వహించారు. ఇందులో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

# చీరాల ఓడరేవుకు గవర్నర్ నజీర్

చీరాల (బాపట్ల) :పెన్ పవర్,ఏప్రిల్ 11: ఎపి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శనివారం చీరాల మండలం ఓడరేవుకు రానున్నారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా .... గవర్నర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓడరేవు తీరంలోని ఐటీసీ అతిథి గఅహంలో బస చేయనున్నారు. ఆదివారం సాయంత్రం తిరిగి వెళతారు.

# జ్యోతిరావు పూలే: భారత్ కు నేటికీ దారి చూపే ధృవతార! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ..

విజయవాడ,పెన్ పవర్,ఏప్రిల్,11, పుణ్యభూమి మహారాష్ట్రలో 1827లో మహాత్మాపూలే జన్మించారు. అతిసామాన్య నేపథ్యం నుంచి ఎదిగారాయన. కానీ తొలినాటి కష్టాలేవీ ఆయన అభ్యాసానికీ, ధైర్యానికీ, సామాజిక నిబద్ధతకూ అడ్డుగోడలు కాలేకపోయాయి. సవాళ్లు ఏవైనా సరే – నిశ్చేష్టులుగా ఉండిపోకుండా.. కష్టపడి జ్ఞానాన్ని ఆర్జించి, ఆ సమస్యలను పరిష్కరించుకోవాలన్న దృఢ సంకల్పమే ఆయనలో ఎన్నడూ తొణికిసలాడేది. చిన్నతనంలోనే, విద్యార్థి దశ నుంచే జ్యోతిరావు పూలేలో అపారమైన జిజ్ఞాస ఉండేది. నిరంతర అధ్యయన శీలి. తన వయసు పిల్లల స్థాయికి మించిన పుస్తకాలను చదివేవాడు. మనం ఎంత ప్రశ్నిస్తే అంత జ్ఞానాన్ని పొందుతాం అని తర్వాతి కాలంలో ఆయనే చెప్పారు. చిన్ననాటి నుంచే ఆయనకు అలవడిన ఆ సత్యాన్వేషణ దృక్పథం ఎక్కడా రాజీపడకుండా జీవితాంతమూ కొనసాగింద

విద్య పట్ల ఆయన దార్శనికత మనందరికీ స్ఫూర్తిదాయకం. దేశ యువతలో పరిశోధన, ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా గత పదేళ్లుగా మేమెంతో కృషి చేశాం. ప్రశ్నించేలా, అన్వేషించేలా, నూతన ఆవిష్కరణలు చేసేలా యువతరాన్ని ప్రోత్సహించే పటిష్టమైన వ్యవస్థను నిర్మిస్తున్నాం. విజ్ఞానం, నైపుణ్యాలు, అవకాశాల్లో పెట్టుబడుల ద్వారా.. సమస్యల పరిష్కర్తలుగా, దేశ ప్రగతికి సారథులుగా భారత్ తన యువతను సశక్తులుగా తీర్చిదిద్దుతోంది.

ఆయన వ్యక్తిగత జీవితమూ ధైర్యసాహసాలను బోధించే పాఠమే. నిరంతరం జనబాహుళ్యంలో ఉంటూ ప్రజల కోసం పరితపించడం ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపింది. అత్యంత క్లిష్టమైన అనారోగ్య సమస్యలు కూడా ఆయన సంకల్పాన్ని సడలించలేకపోయాయి. పక్షవాతం బారిన పడి శరీరం సహకరించని స్థితిలోనూ తన కృషిని కొనసాగించారు. అవును, ఆయన శరీరం కఠిన పరీక్షను ఎదుర్కొని ఉండవచ్చు.. కానీ సమాజం పట్ల ఆయన నిబద్ధత మాత్రం సడలలేదు. ఆయన జీవితంలోని ఈ అకుంఠిత దీక్షే.. నేడు ఎన్నో కష్టాలకోర్చి, పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తున్న లక్షలాది మందికి స్ఫూర్తినిస్తోంది.

మనది పుణ్యభూమి. విశిష్టమైన భావాలు, నిరుపమాన త్యాగాలు, అకుంఠిత దీక్షతో మన సమాజాన్ని శక్తిమంతంగా మలచిన మహనీయులు, వీరనారులకు నిలయమిది. మార్పు ఎక్కడినుంచో మొదలవుతుందని ఎదురుచూడలేదు. వారే మార్పునకు నాంది పలికారు. శతాబ్దాల నుంచి దేశంలో సామాజిక పురోగతి దిశగా.. మన సమాజం నుంచే శంఖారావం వినిపించింది. పీడితుల వ్యథను గుర్తించి.. దానిని 'తలరాత' అని సరిపెట్టుకోకుండా ఎదురుతిరిగిన వారి నుంచి ఆ చైతన్యం పుట్టుకొచ్చింది. అలాంటి యోధుల్లో ఒకరు మహాత్మా జ్యోతిరావు పూలే.

2022లో పూణే పర్యటన సందర్భంగా.. అక్కడి మహాత్మా పూలే భవ్య విగ్రహం వద్ద నివాళి అర్పించడం నాకెప్పటికీ గుర్తుంటుంది. ఆయన ద్విశతాబ్ది జయంత్యుత్సవాల ప్రారంభ వేళ.. ఆయన ఆశయాల దిశగా పునరంకితం కావడమే మనం అర్పించే ఘనమైన నివాళి. ముఖ్యంగా ఆయనకెంతో ఇష్టమైన విద్య వంటి ఆదర్శాలకు మనం పునరంకితం కావాలి. అన్యాయంపై నిరసన తెలిపే సున్నితత్వాన్ని



పెంచుకోవాలి. సమాజ స్వయం సంస్కరణ సామర్థ్యంపై మన విశ్వాసాన్ని బలంగా చాటాలి. నైతిక స్పష్టత, ప్రజా ప్రయోజనం రెండూ తోడైతే.. ఈ సమాజ శక్తి దేశంలో అద్భుతాలు సృష్టించగలదని ఆయన జీవితం నిరూపించింది. అందుకే నేటికీ లక్షలాది మందికి ఆయన ఆలోచనలు బలాన్నిస్తున్నాయి. ఆయన మాటలూ, చర్యలూ నేటికీ ఆశను చిగురింపజేస్తున్నాయి. ఆయన జన్మించి దాదాపు రెండు వందల ఏళ్లు గడుస్తున్నా – మహాత్మా జ్యోతిరావు పూలే గత కాలపు శక్తిగానే కాకుండా.. నవ భారత భవితకు మార్గదర్శిగా విరాజిల్లుతున్నారు.

# బొప్పూడిలో వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల మహోత్సవం

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 : చిలకలూరిపేట: మండలంలోని బొప్పూడి గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 43వ వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఈ నెల 13వ తేదీననిర్వహించనున్న ఈ భారీ వేడుక కోసం ఆలయ అధికారులు, పాలక వర్గ సభ్యులు అత్యంత వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 11,12,13 రోజుల పాటు ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మిన్నంటనున్నాయి. స్వామివారికి ప్రత్యేకంగా నిర్వహించే అభిషేకాలు, నవగ్రహ హోమం, శాంతి యజ్ఞం వంటి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంలో మునిగిపోనుంది.



తిరునాళ్లలో ప్రధాన ఘట్టంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీ హనుమత్ లక్ష్మణ సమేత శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా, రమణీయంగా జరగనుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను పర్యవేక్షిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఎక్సపేర్ అయినా శీతల పానియాలల అమ్మకం..






గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 11, రోగుల ప్రాణాలతో చెలగాటం మూడు నెలల క్రితం కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ అమ్ముతున్న దుకాణదారులు ఇదేంటి అని అడిగితే చూసుకోలేదు అంటూ విచిత్ర సమాధానం కనీసం నెలకు ఒకసారి అయినా దుకాణదారుల విక్రయాలపై దృష్టి సారించని ఆసుపత్రి పరిపాలన విభాగం మామూళ్ల మత్తులో ఊగుతున్నారా అంటూ అనుమానం వ్యక్తం చేస్తున్న రోగులు కనీసం ఫుడ్ సేఫ్టీ అధికారులు అయినా ద్రుష్టి సారిస్తారా? రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇటువంటి దుకాణదారులపై చర్యలు తీసుకుంటారా?? యధావిధిగా కన్నులు మూసుకుంటారా వేచి చూడాలి?

# మహిళా విద్యకు మార్గదర్శి మహాత్మా జ్యోతిబా పూలే..ఎమ్మెల్యే గళ్ళా మాధవి..





గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 11, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నేతలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఉద్దేశించి మాట్లాడుతూ.సమాజంలో మహిళా విద్యకు ఆయన చేసిన కృషి అనన్యసామాన్యమని, తన భార్యకు స్వయంగా చదువు నేర్పించి, దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిపిన గొప్ప మహనీయుడు జ్యోతి బా పూలేనని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పూలే ఆలోచనల వల్ల ఎన్నో ఆడపిల్లలు విద్యాభ్యాసం వైపు మళ్లి, అభివృద్ధి దిశగా పయనించాయని తెలిపారు. సమాజంలో కొంతమంది వ్యక్తులు చేసిన కృషికి "మహాత్మ" అనే బిరుదు లభిస్తుందని, అయితే పూలే ని మాత్రం సమాజమే మహాత్ముడిగా గౌరవించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇది ఆయన సమాజానికి చేసిన సేవలకు నిదర్శనమని అన్నారు. చదువు అజ్ఞానాన్ని దగ్ధం చేస్తుంది, ఆ జ్ఞానం మనలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తుంది" అనే పూలే నినాదాన్ని స్మరించుకుంటూ, సమాజంలో మార్పు తీసుకురావాలంటే ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రశ్నించే ధోరణి ఉన్నవారే సమాజ మార్పుకు కారణమవుతారని తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడా జ్యోతిరావు పూలే ఆలోచనల ప్రభావంతో ముందుకు వచ్చారని, సమాజంలో సమానత్వం కోసం వారు ఇద్దరూ చేసిన కృషి అపారమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. నాటి కాలంలో ఆడపిల్ల పుట్టడాన్నే భారంగా భావించే పరిస్థితుల్లో, వారికి విద్య అందించి గౌరవప్రదమైన స్థానం కల్పించాలనే ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చిన మహనీయుడు పూలే గారేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటి నాయకులు కూడా నడవాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే కి ఘనంగా నివాళులర్పించారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు ఆదర్శప్రాయం..జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ..

విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 11, సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన సంఘ సంస్కర్త సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో శనివారం తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు సామాజిక ఉద్యమానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. జ్యోతిరావు పూలే భారతీయులంతా ఒకటే అని, సమాజంలో అసమానతలకు రూపు మాపి ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనకు అద్యుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. మానవుడికి విద్య జ్ఞాన జ్యోతిలాంటిదని మహాత్మ జ్యోతిరావు పూలే విశ్వసించేవారన్నారు. ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అచారించాల్సిన అవసరం ఉందన్నారు. 19వ శతాబ్దంలో ఫ్రెంచ్ ఉద్యమంలో పాల్గొని పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిసలు పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి



వారి హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు సాదికారత దిశగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కలెక్టర్ అన్నారు. గాందీజీ కంటే ముందే మహాత్మా అని బిరుదు పొందడం ఆమన దార్శనీకతకు నిదర్శనం అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిసలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

# కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతి బా పూలే... జిల్లా కలెక్టర్ సి.యం సాయికాంత్..

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 11, అస్పృశ్యత, కుల వివక్ష, బాల్య వివాహాలు వంటి సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతి బా పూలే అని జిల్లా కలెక్టర్ సి.యం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా కలక్టరేట్ లోని వీసీ హాల్ లో మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ సి.యం సాయికాంత్ వర్మ , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూలే ఆలోచన



విధానం నేటి విద్యావ్యవస్థ బలోపేతం చేయడానికి, బాలికా విద్య పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టడానికి దోహదం చేశాయన్నారు. సమాజంలో దురాగతాలను రూపుమపుటకు బాటలు వేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారి 100 రోజుల చలివేంద్రం కార్యక్రమంలో ముఖ్య అతిధి ఎస్ ఐ రాజు.






జగ్గయ్యపేట పెన్ పవర్, ఏప్రిల్, 11:ఈరోజు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జగ్గయ్యపేట వారి వందరోజుల చలివేంద్రం కార్యక్రమంలో 11వ రోజు విజయనగరం వాస్తవ్యులు నందూరు రాజేష్,కృష్ణవేణి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి వితరణతో మజ్జిగ మరియు అల్పాహారం పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట ఎస్ ఐ రాజు విచ్చేసినారు. ఈ కార్యక్రమం వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసరావు మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు వీరవల్లి పద్మావతి మరియు అధ్యక్షులు గెల్లా నాగేశ్వరావు,మారం శ్రీనివాసరావు,స్వామి కృష్ణ, రాయపూడి రమేష్,రాయపూడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మహిళా విభాగంలో రాయపూడి నాగలక్ష్మి మరియు వీరవల్లి ప్రమీల కుమారి పాల్గొన్నారు. మరియు జిల్లా కమిటీ మెంబర్లు గెల్లా పూర్ణచంద్రరావు,పెనుగొండ రామకృష్ణ, పేరూరి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సమానత్వం కోసం కృషి చేసిన మహనీయులు పూలే: మంత్రి

రాయచోటి మహిళా విద్యాదాత, అణగారిన వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మాసాపేట బ్రిడ్జి వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్, నెహ్రూ, జ్యోతి రావు పూలే ఆశయాలు స్ఫూర్తితో భారత దేశం ముందుకు వెళుతుందన్నారు. మహారాష్ట్రలో 1827లో జన్మించిన ఆయన, సావిత్రీబాయి పూలేతో కలిసి 1848లో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించినట్లు ఆయన పేర్కొన్నారు. మహాత్మా పూలే సామాజిక సమానత్వం కోసం చేసిన కృషికి గుర్తుగా ఆయన జయంతిని భారతదేశంలో, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం నిర్వహించుకుంటున్నారని చెప్పారు. బిసిల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకొంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్



**నెల్లూరు, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా... త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు.ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు.పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు.వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ -- 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది. ఆస్ట్రేలియా,

సింగపూర్ మరియు డెన్మార్క్ వంటి దేశాల్లో అమలులో ఉన్న మైనర్ల డిజిటల్ భద్రతా చట్టాలను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ముసాయిదా చట్టం సిద్ధం చేసిన తర్వాత ఏపీ కేబినెట్ ఆమోదముద్ర వేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత శాసనసభ ఆమోదం తర్వాత... గవర్నర్ సంతకం చేయాలి. ఆ తర్వాత గెజిట్ విడుదలవుతుంది.


03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు

**తిరుపతి, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం.రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. గతంలో రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి నాయుడుపేటను విడదీసి కొత్త నియోజకవర్గం చేసే ఛాన్స్ ఉంది.పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం కేంద్రంగా కొత్త స్థానం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. పీలేరు నియోజకవర్గం నుంచి కలికిరి కేంద్రంగా మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.అసెంబ్లీ స్థానాలతో పాటు ఉమ్మడి జిల్లాలో మరో లోక్ సభ స్థానం కూడా పెరిగే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి రెండు పార్లమెంట్ స్థానాలు ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో కొత్తగా ఏర్పడే పార్లమెంట్ స్థానం జనరల్ కేటగిరీ అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటి నుంచే ఆయా నియోజకవర్గాల కీలక నేతలు ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. జిల్లాల విభజనతో ఇప్పటికే మూడు ముక్కలైన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇప్పుడు నియోజకవర్గాల పెంపుతో పొలిటికల్ పవర్‌హౌస్‌గా మారబోతోంది. ఈ మార్పులు ఏ పార్టీకి కలిసి వస్తాయి? పాత నియోజకవర్గాల సరిహద్దులు ఎలా మారుతాయి? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# జనారణ్యంలోకి జంతువులు

**కర్నూలు, ఏప్రిల్ 11, పెన్ పవర్:** రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి.చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు.చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు. కానీ ఆకస్మాత్తుగా మనిషి ఎదురైతే దాని రక్షణలో భాగంగా దాడి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి.వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి. రైతులలో తక్షణమే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.అటవీ భూముల ఆక్రమణలతో పులుల సహజ ఆవాసాలను తగ్గిపోయేలా చేస్తూ, వన్యప్రాణులను మానవ నివాసాలకు మరింత దగ్గరగా నెడుతున్నాయి. దట్టమైన అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు ఇప్పుడు జనావాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉందని, ఇది తమ జీవనోపాధికి ముప్పుగా మారిందని రైతులు వాపోతున్నారు.కొన్నిసార్లు పొలాల దగ్గర చిరుతపులులు సంచారం ఉన్నట్టుగా రైతులు చూస్తున్నారు. దానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పశువులను, మేకలను మేతకు బయటకు తీసుకెళ్లాలంటే భయపడుతున్నాయి.

## వైసీపీలో మారుతున్న సామాజిక లెక్కలు

**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** వైఎస్సార్ పార్టీ.. ఏపీలో విపక్షం. మాజీ సీఎం వైఎస్సార్ తనయుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర విభజన, కాంగ్రెస్ వైఖరితో విభేదించి కొత్తపార్టీ పెట్టిన రాజకీయ అసాధ్యుడు. ఐదేళ్ల విపక్ష బాధ్యతల తర్వాత 2019లో అధికారాన్ని సైతం సాధించి, సీఎంగా పాలన సాగించారు. పరిపాలన సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ప్రజామోదం లేకపోవడం, అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ అలుపెరగక చేపట్టిన ప్రచారంతో.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది.

బేసిగ్గా చూస్తే.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఎక్కువ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే దక్కాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయా సామాజిక వర్గం నేతలు.. రాజకీయాల్లో హడావుడి చేసేవారు. వారు కోటరీ కట్టి జగన్ కు కళ్లు, చెవులుగా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి నేతలు పవర్ పోవడం, లోకేష్ రెడ్ బుక్ లాంటి పరిణామాలతో కాస్త సైలెంట్ అయ్యారు. వారిస్థానాల్లో ఇప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు .. ముందుండి పార్టీ కార్యక్రమాలను నడుపుతున్నారు.బొత్స సత్యనారాయణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా చురుకుగా వ్యవహరిస్తుండగా, అంబటి రాంబాబు, పేర్ని నాని పార్టీ స్వరంగా నిలుస్తున్నారు. జోగి రమేష్ కూడా బెయిల్‌పై విడుదలైన తర్వాత తన స్వరాన్ని మరింత పెంచారు. పార్టీ కార్యక్రమాలు, మీడియా సమావేశాల్లో వీరే ముందుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే... వైసీపీలో సామాజిక సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కష్టకాలంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన నేతలు ముందుకు వచ్చి పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదే సమయంలో జగన్‌కు సమీపంగా ఉన్న నేతలు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇదే నేతలు ఒక వేళ జగన్రాజకీయంగా పుంజుకుంటే మళ్లీ ఆయన పక్కకు చేరతారని, కోటరీ కడతారనే వాదనలు వినిపిస్తున్నాయి.గతంలో జగన్ అధికారంలోకి రాగానే తన సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన మంత్రి పదవులను అప్పగించారు. జగన్ హయాంలో దాదాపు 24 మంది ప్రభుత్వ సలహాదారులలో 17 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం అప్పట్లో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇప్పుడు అదే నేతలు మౌనంగా ఉండడానికి కారణం ఏమిటనే చర్చ సాగుతోంది.

# రాజ్యసభ రేసు భారీగా పెరుగుతున్న ఆశావహులు




**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది.మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను

పాటిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

# టీడీపీలో ధర్డ్ జనరేషన్..3.0

**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:**
తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ణూ 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ణూ 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం



సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది.సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం వీఎ ణూ యాప్‌ను సమర్థవంతంగా ం

వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అభిషేక్-హెడ్ తుఫాన్ బ్యాటింగ్.. పంజాబ్ కింగ్స్ టార్గెట్ ఎంతంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్ తో జరుగుతున్న సన్ రైజర్స్ హైదరాబాద్ పంజా విసిరింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ఎస్ఆర్?హెచ్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకరమైన బ్యాటింగ్ తో విరుచుకుపడగా, మరోవైపు హెడ్ మాత్రం బౌండరీలు బాదుతూ పంజాబ్ బౌలర్లకు చుక్కలు చూపెట్టాడు. ఈ క్రమంలో అభి ఫాస్టెస్ట్ 50 అందుకున్నాడు. 18 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడీ లెఫ్ట్ హ్యాండర్. అతని దెబ్బకు సన్ రైజర్స్ హైదరాబాద్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలో శశాంక్ సింగ్ బౌలింగ్ లో ఈ ఓపెనర్లు ఇద్దరు పెవిలియన్ కి చేరుకున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. కానీ 9వ ఓవర్ వేసిన శాశంక్ సింగ్ బౌలింగ్ లో ఫస్ట్ బంతికే ట్రావిస్ హెడ్ (23 బంతుల్లో 5 ఫోర్లు 1 సిక్సులతో 38 పరుగులు) అవుట్ అయ్యాడు. హాఫ్ సెంచరీతో చెలరేగిన అభిషేక్ శర్మ (28 బంతుల్లో 5 ఫోర్లు 8 సిక్సులతో 74 పరుగులు)ని కూడా అదే ఓవర్లో శాశంక్ వేసి స్లో బాల్ కి వికెట్ ఇచ్చేసి అభి పెవిలియన్ కి చేరుకున్నాడు. దీంతో ఒకే ఓవర్లో రెండు వికెట్లు నష్టపోయి ఇబ్బందుల్లో పడింది.

అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ సన్ రైజర్స్ జట్టు నెట్ రన్ రేట్ తగ్గకుండా జాగ్రత్తగా బ్యాటింగ్ చేశారు.. ఈ క్రమంలో అర్షదీప్ బౌలింగ్ లో డీప్ వికెట్ మీదుగా ఆడిన భారీ షాట్ కి బౌండరీ లైన్ దగ్గర మార్కో యాన్సెన్ క్యాచ్ పట్టడంతో ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్ ఇషాన్ ( 17 బంతుల్లో 3 ఫోర్లు 1 సిక్సుతో 27 పరుగులు) మైదానం వీడాడు. తర్వాత పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో అనికేత్ వర్మ-- క్లాసెన్ సుమారు 2 ఓవర్ల పాటు నెమ్మదిగా బ్యాటింగ్ చేశారు.
ఇక 16వ ఓవర్ నుంచి మళ్లీ బ్యాటింగ్ లో ఆరెంజ్ ఆర్మీ దూకుడు పెంచింది. యుజేంద్ర చాహల్ వేసిన మొదటి బంతిని సిక్స్, మూడో బాల్ ని ఫోర్ కొట్టి మంచి ఊపుమీదున్న అనికేత్ వర్మ (18) రనౌట్ అయ్యాడు. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన సలీల్ ఆరోరా పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. కేవలం 9 రన్స్ మాత్రమే చేసి వెనుదిరిగాడు. ఇక చివర్లో క్లాసెన్ కూడా పెవిలియన్ కి చేరడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 219 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ ముందు 220 పరుగుల టార్గెట్ ఉంది. పంజాబ్ బౌలర్లలో శాశంక్ సింగ్, అర్షదీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీసుకోగా, జేవియర్ బార్ట్‌లెట్ ఒక వికెట్ పడగొట్టాడు.

# అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సన్‌రైజర్స్‌పై భారీ టార్గెట్‌ను ఊదేసిన పంజాబ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద కొనసాగుతోంది. న్యూ చండీగఢ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (69 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (57), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (51) హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో పంజాబ్ గెలుపు సులువే అనిపించింది. అయితే, సన్‌రైజర్స్ బౌలర్ శివాంగ్ కుమార్ (3/33) ఒకే ఓవర్‌లో వీరిద్దరినీ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (38)తో కలిసి తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరి దూకుడుతో సన్‌రైజర్స్ భారీ స్కోరు చేయగలిగినా, బౌలర్ల వైఫల్యంతో ఓటమి తప్పలేదు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. డే/నైట్ మ్యాచ్‌లో 215కు పైగా పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. ఈ భారీ ఛేదనతో పంజాబ్ జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు కాగా, మరోసారి బౌలింగ్‌లో విఫలమైన సన్‌రైజర్స్ కు నిరాశ తప్పలేదు.

# చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య కీలక మ్యాచ్.. ఈ పోరులో ఎవరు గెలుస్తారంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఆసక్తికరమైన పోరు జరగనుంది. ఈ మ్యాచులో గెలిచి టోర్నీలో ఖాతా ఓపెన్ చేయాలని ఎల్లో ఆర్మీ చూస్తుండగా.. చెన్నపై విజయం సాధించి గుజరాత్ పై ఒక్క రన్ తేడాతో ఓడిన బాధని దిగమింగుకోవాలని చూస్తుంది. దీంతో ఈ రెండు జట్లకి మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. చెన్నై సూపర్ కింగ్స్ : ఈ సీజన్‌లో చెన్నై ఆటతీరు ఫ్యాన్స్ ని తీవ్ర నిరాశకు గురి చేస్తుంది. ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయిన సీఎస్‌కే, బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతోంది. ఫామ్ కోల్పోయిన సంజూ శాంసన్ ఈ మ్యాచులో ఎలా రాణిస్తాడనేది ఆసక్తికరంగా మారింది. జట్టుకు ఊరటనిచ్చే విషయం ఏమిటంటే, విధ్వంసకర బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ తుది జట్టులోకి రావడం. అతని రాకతో సీఎస్‌కే బ్యాటింగ్ లైనప్ మరింత బలోపేతం కానుంది.
ఢిల్లీ క్యాపిటల్స్ : అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు అద్భుతమైన ఫామ్‌లో ఉంది. గత మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన పోరులో కేవలం ఒకే ఒక్క పరుగుతో ఓడిపోయినప్పటికీ, ఆ జట్టు ఆత్మవిశ్వాసం ఏమాత్రం తగ్గలేదు. డేవిడ్ మిల్లర్ గత మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినప్పటికీ తృటిలో విజయాన్ని దక్కించుకులేకపోయారు.

**పిచ్ రిపోర్ట్:**
సాధారణంగా చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుంది, కానీ ఇటీవలి కాలంలో ఇక్కడ భారీ స్కోర్లు నమోదు అవుతున్నాయి. బ్యాటర్లకు స్వర్గధామంగా మారిన ఈ పిచ్‌పై మరోసారి పరుగుల వరద పారే ఛాన్స్ ఉంది. ఈ ఫ్లాట్ ట్రాక్‌పై టాస్ గెలిచిన జట్టు భారీ స్కోరు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటుంది.

**ఎవరు గెలుస్తారంటే?**
ప్రస్తుత ఫామ్ ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకే విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిని గెలిచిన ఢిల్లీ, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతుంది. ఈ మ్యాచ్ గెలిస్తే వారు మూడో స్థానానికి వెళ్తారు. కానీ డెవాల్డ్ బ్రెవిస్ రాకతో చెన్నై కూడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది.



# ఒకరితోనే డేటింగ్ అతడితోనే పెళ్లి!





ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి వ్యక్తిగత జీవితంపై పూర్తి క్లారిటీతో ఉందా? అంటే అవుననే అనాలి. నేటి తరం యువత డేటింగ్ సంస్కృతిపై భిన్నమైన అభిప్రాయాలతో ఉన్నప్పటికీ కృతి మాత్రం పాత తరం విలువలకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొచ్చింది. తాను ఎవరితోనైనా డేటింగ్ చేస్తే? అది కేవలం పెళ్లి కోసమే ఉంటుందని ఒకరితోనే ప్రేమ.. అతడితోనే జీవితం అనే సూత్రాన్ని తాను నమ్ముతానని వెల్లడించింది. ఈ వ్యాఖ్యలు ఆమెలోని పరిణతిని, సంప్ర దాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చాటుతున్నాయి. ప్రేమ , పెళ్లి విషయంలో కృతి శెట్టికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉన్నట్లు కనిపిస్తుందని ఆమె మాటలతో అర్థమవుతుంది. ప్రస్తుతానికి కృతిశెట్టి దృష్టి సినిమాలపైనే ఉందని మరో ఐదేళ్ల వరకు ప్రేమ లేదా పెళ్లి అనే ఆలోచనే తన దరిదాపుల్లోకి రాదని స్పష్టం చేసింది. ఐదేళ్ల తర్వాత మాత్రమే తన వ్యక్తిగత జీవితం గురించి ఒక నిర్ణయం తీసుకుంటానని అప్పటి వరకు తన శక్తిని, సమయాన్ని నటనకే కేటాయిస్తానని పేర్కొంది. ప్రేమ అనేది ఒక బాధ్యత అని సరదా కోసం చేసే పని కాదని కృతి అభిప్రాయపడింది. తాను పెళ్లాడబోయే వ్యక్తి తనను అర్థం చేసుకునేవాడై, తన వృత్తిని గౌరవించే వాడై ఉండాలంది. డేటింగ్ పేరుతో సమయాన్ని వృధా చేయడం కంటే ఒకే వ్యక్తితో బలమైన బంధాన్ని ఏర్పరచుకోవడమే ఉత్తమమని అమ్మడు నమ్ముతోంది. గ్లామర్ ప్రపంచంలో ఉంటూ ఇంతటి స్థిరమైన ఆలోచనలు కలిగి ఉండటం విశేషం. కెరీర్ ప్రారంభంలోనే ఇలాంటి స్పష్టత ఉండటం వల్ల వృత్తిపరంగా ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉంది. చాలామంది నటీమణులు కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు రూమర్ల బారిన పడుతుంటారు. అయితే కృతి శెట్టి ముందే ఇలాంటి ప్రకటన చేయడం ద్వారా అనవసరమైన గాసిప్స్‌కు చెక్ పెట్టినట్లయింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లోనూ అవకాశాలు దక్కించుకుంటున్న మంగళూరు భామ నటనతో ప్రేక్షకులను మెప్పించడమే పరమావధిగా భావిస్తుంది.కృతి శెట్టి కెరీర్ పై ఉన్న స్పష్టతతో ఇటు నిర్మాతలకు, అటు అభిమానులకు ఒకరకమైన భరోసా ఇచ్చినట్లే. ఐదేళ్ల పాటు కేవలం వెండితెరపైనే కనిపిస్తానని చెప్పడం ఆమె అంకితభావాన్ని సూచిస్తోంది. దీంతో నిర్మాతలు నిశ్చింతగా సినిమాలు చేసుకోవచ్చు. కృతి శెట్టి ఫాలోవర్స్ అమ్మడి కోస ప్రయత్నాలు చేయొచ్చు. ఈ బ్యూటీ నటించిన ఎల్ ఐ కె సినిమా కొన్ని గంటల క్రితమే రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయంపై అమ్మడు చాలా ఆశలే పెట్టుకుంది. అలాగే తెలుగులోనూ ఓ అగ్ర హీరో ప్రాజెక్ట్ కు సైన్ చేసింది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965